https://vijayamdaily.com

# విజయం

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

పేజీలు : 12 గురువారం అగస్టు 24 2023 https://vijayamdaily.com







## హరిప్రియకు అవకాశం వచ్చేనా...?

- రెండవ సారి గెలుపు దక్కేనా..?
- చిన్న వయస్సులోనే అసెంబ్లీకి
- ఇల్లెందు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియ బయోడేటా..

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

చిన్న వయస్సులోనే రాజకీయ అరగ్రేటం చేశారు.. తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేసి ఓడిపోయారు.. అనుకోకుండా పార్టీ మారారు.. అభ్యర్థిగా అవకాశం వచ్చింది.. అదృష్టం కలిసివచ్చి పిన్నవయస్సులోనే ఎమ్మెల్యే అయ్యారు. ఆ తరువాత నక్కతోక తొక్కినట్లుగా అధికార పార్టీలో లక్కును పొంది ఎమ్మెల్యే అయ్యారు.. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో ఇల్లందు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా టిక్కెట్ దక్కించుకున్నారు. మరోసారి ఎమ్మెల్యే అయ్యేందుకు ప్రచారం ప్రారంభించిన ఎమ్మెల్యే బానోతు హరిప్రియ తను ప్రాతినిధ్యం వహిస్తున్న ఇల్లెందు అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని, మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరుతున్నారు.అయితే అక్కడ బీఆర్ఎస్ పార్టీకి అంతర్గత పోరు ఉండటం, కొందరు బహిరంగంగానే వ్యతిరేకిస్తుండటంతో కొంత మైనస్ ఉన్నప్పటికి 2లో..



- సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో బీఆర్ఎస్ టిక్కెట్ దక్కించుకున్న మదన్ లాల్
- ఓటమి నుంచి గెలుపుకు వెళ్తారా..?
- వైరా ఎమ్మెల్యే అభ్యర్థి మదన్ లాల్ బయోడేటా..

## అదృష్టం వరించింది.. నిలుస్తుందా..?

(వైరా-విజయంన్యూస్)

ఆరు పాదాలపై నడిచి రావడమంటే ఇదేనేమో..? ఎదుటోడి దురదృష్టం..పక్కనోడికి అదృష్టమైనట్లు మదన్ లాల్ కు అదృష్టం ఆరుపాదాలపై నడుచుకుంటూ తన ఇంటికి వచ్చింది.. స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అభిమానంతో జగన్ పార్టీలో చేరిన మదన్ లాల్ టిక్కెట్ అవకాశం వచ్చింది.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు వైరా ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం రావడం.. గెలవడం జరిగింది.. ఆ తరువాత పార్టీ మారిన ఆయన తదుపరి ఎన్నికల్లో ఓటమి చెందారు.. అయినప్పటికి ఆ పార్టీనే నమ్ముకుని ఉన్న మదన్ లాల్ కు అదృష్టం ఆరు పాదాలపై నడిచి వచ్చినట్లు మదన్ లాల్ కు బీఆర్ఎస్ సీటు కలిసి వచ్చింది.. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో సిట్టింగ్ ఎమ్మెల్యేను కాదని మదన్ లాల్ కు టిక్కెట్ ఇవ్వడంతో ఆయన ఫుల్ జోష్ లో ఉన్నారు. పార్టీని గెలిపించేందుకు, రెండవ సారి ఎమ్మెల్యేగా విజయం సాధించేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు..

4లో..

## 50ఏళ్లలో కాంగ్రెస్ ఏం చేసింది..?

4లో..

**నాడు బురదుంటే..నేడు రోడ్లు చేసినం**

**నాడు చికటుంటే..నేడు విద్యుత్ ఎల్ ఈడీ లైట్లతో వెలుగులు నింపినం**

**నాడు డొంకలుంటే..నేడు బీటీ రోడ్లు వేసినం**

**గల్లీగల్లీకి సీసీ రోడ్డు.. డొంకలకు బీటీ రోడ్లు వేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే**

**అభివద్ది పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

కాంగ్రెస్ పార్టీ గడిచిన 50ఏళ్ల కాలంలో ఏం చేసిందని, రఘునాథపాలెం మండలంను మురికి కూపంగా మిగిల్చిందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రశ్నించారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం అదే రఘునాథపాలెం మండలాన్ని అద్భుతంగా డెవలఫ్ చేశామని, నాడు బురదను మిగిల్చితే..నేడు గల్లిగల్లీకి రోడ్లు వేశామన్నారు. నాడు వీధుల్లో విద్యుత్ దీపాలు కరువైయ్యేవని, నేడు ఎల్ఈడీ బల్బులతో వెలుగులను

# హరిప్రియకు అవకాశం వచ్చేనా..?



హరిప్రియకు పార్టీ అధిష్టానం, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్యే తాతామధు ఆశీస్సులు ఉన్నట్లుగా తెలుస్తోంది. ఆమె గెలుపు కోసం వారు అనేక దఫాలుగా ప్రచార కార్యక్రమంలో పాల్గొనే అవకాశం లేకపోలేదు. మొత్తానికి అతిచిన్న వయస్సులోనే ఎమ్మెల్యే అయిన హరిప్రియనాయక్ వరసగా రెండవ సారి విజయం సాధిస్తారా..? లేదంటే తనకు ఎమ్మెల్యే ను గెలిపించిన కాంగ్రెస్ పై ఓటమి చెందుతురా..? ఇల్లందు ప్రజలు ఎలాంటి తీర్పు ఇస్తారో చూడాల్సిందే..?

**హరిప్రియనాయక్ బయోడేటా**

**పుట్టినతేదీ: 1 మే 1985**

**జన్మస్థలం: కొత్తగూడెం జిల్లాకేంద్రం**

**తల్లిదండ్రులు: సీతారాం, ధర్జన్**

**భర్త: బానోత్ హరిసింగ్**

**సంతానం: రుద్రభారతి ప్రియ**

**విద్యార్హతలు: ఎంటెక్ (సీఎస్ఈ)**

### రాజకీయ నేపథ్యం:



భర్త హరిసింగ్ తొలిరోజుల్లో టీడీపీలో పనిచేశారు. ఆయన రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకుని ఆమె భర్త వెంటే నడిచారు. 2014లో ఇల్లెందు నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం ఆమె ఐదేళ్ల పాటు టీడీపీ ఇల్లెందు నియోజకవర్గ ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వర్తించారు. సమాంతరంగా హైదరాబాద్‌తోపాటు పలు చోట్ల ఉన్న తమ విద్యాసంస్థలను నడిపించారు. విద్యావేత్తగా పేర్గాంచారు. 2018లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఇల్లెందు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సీటు సాధించి ఎన్నికల్లో గెలిచారు. అనంతరం రాజకీయ పరిణామాలతో పార్టీ మారి అధికార బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిపోయారు. ఐదేళ్ల పాటు ఎమ్మెల్యేగా పనిచేసిన ఆమె ప్రజల నుంచి అద్భుతమైన ప్రజాధారణ పొందారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో ఇల్లెందు అభివృద్ధికి ప్రయత్నం చేశారు. అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారు. తాజాగా బీఆర్ఎస్ అధిష్టానం ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో స్థానాన్ని సంపాదించారు. ఇల్లెందు నుంచి ఆమె బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనున్నారు.వరసగా రెండవ సారి విజయం సాధించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. అయితే వర్గపోరు ఫలితంగా ఫలితాల్లో మార్పులు వచ్చే అవకాశం ఉంది.. కాంగ్రెస్, కమ్యూనిస్టులకు కంచుకోటగా ఉన్న ఇల్లెందు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలవడమంటే సాహసం చేయాల్సిందే.. చూడాలి మరీ.. హరిప్రియ భవిష్యత్ ఎలా ఉండబోతుందో..?

## బలాలు

రెండు సార్లు వరసగా విజయం సాధించి హ్యాట్రిక్ సాధించే దిశగా అడుగులేస్తున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వం, బీఆర్ఎస్ పార్టీ నుంచి టిక్కెట్ సాధించడం బలం.. ప్రభుత్వ ఓటింగ్, తెలంగాణ వాదం ఉండటం బలం. బీఆర్ఎస్ గ్రామీణ స్థాయి నుంచి బలోపేతం కావడం బలం. గిరిజన మహిళగా విద్యావంతురాలు కావడం బలం. మంత్రి పువ్వాడ తో పాటు



ఎమ్మెల్సీ తాతామధు సపోర్టు ఉండటం. సీఎం కేసీఆర్ ఆశీర్వాదం ఉండటం. ఇల్లందులో గడిచిన నాలుగేళ్లలో ప్రభుత్వ పథకాలను అమలు చేయడం. రైతు బంధు, రుణమాఫీ, పింఛన్ అందించడం.

## బలహీనతలు

హరిప్రియనాయక్ వరసగా పార్టీలు మారడం. గెలిపించిన పార్టీని వదిలేయడం. ఎమ్మెల్యే హరిప్రియనాయక్ అయితే ఆమె భర్త, తండ్రి పెత్తనం చేయించడం. వారు ప్రజలపై ఇష్టానుసారంగా మాట్లాడటం. ప్రశ్నిస్తే వారిపై ఆగ్రహించి కోపగించుకోవడం. కాంగ్రెస్ పార్టీ బలంగా ఉండటం. కాంగ్రెస్ అభ్యర్థిగా సీనియర్ ఎమ్మెల్యే కోరం కనకయ్య అవకాశం వస్తే కొంత నాయకత్వం మైనస్ అయ్యే అవకాశం ఉండటం. ఐదేళ్లలో ప్రధాన డెవలప్ పనులు పూర్తి చేయకపోవడం. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం.

# దివ్యాంగులకు దేవుడు సీఎం కేసీఆర్

**వారందరికి చేయూతనందించింది తెలంగాణ సర్కార్**

**ప్రజల ప్రభుత్వానికి అండగా నిలవాల్సిన సమయం వచ్చింది**

**ప్రజాసంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించండి**

**దివ్యాంగులకు ఆసరా పింఛన్ రూ.4016 ప్రొసిడింగ్ ను అందజేసిన మంత్రి పువ్వాడ**




ఖమ్మం, ఆగస్టు 23(విజయంన్యూస్): దివ్యాంగులకు దేవుడు సీఎం కేసీఆర్ అని, గత ప్రభుత్వాలు రూ.200 పింఛన్ ఇస్తే సీఎం కేసీఆర్ రూ.4016 ఫించన్ ఇస్తున్న కనిపించే దేవుడు సీఎం కేసీఆర్ అని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కొనియాడు. దివ్యాంగులకు చేయూతనందించిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. దివ్యాంగులకు మరింత చేయూతను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పెన్షన్ ను రూ. 3016 ల నుండి రూ. 4016 లకు పెంచిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన దివ్యాంగులకు అదనంగా పెన్షన్ పెంపుదల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, మంత్రి పెన్షన్ పెంపు ప్రొసీడింగ్స్ అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవీయ కోణంలో ఆలోచించి, దివ్యాంగుల పెన్షన్ వారి ఖర్చులకు సరిపడా ఉండాలని పెంచినట్లు తెలిపారు. 4016 పెన్షన్ తో ఖమ్మం నియోజకవర్గంలో 5522 మంది దివ్యాంగులకు ప్రతి నెల 2 కోట్ల 18 లక్షల రూపాయలు అందించి, సామాజిక భద్రత కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. కొత్త రాష్ట్రమైన సంక్షేమం కొరకు ఏ రాష్ట్రం లో పెట్టనంత ఖర్చు పెడుతున్నట్లు ఆయన తెలిపారు. క్రొత్త రాష్ట్రమైన అన్ని వర్గాలను కలుపుకొని జనరంజక పాలన అందిస్తున్నట్లు మంత్రి అన్నారు. దంపతులతో పెన్షన్ పొందుతున్నవారు మరణిస్తే, ఆటోమేటిక్ గా వారి జీవిత భాగస్వామికి పెన్షన్ వస్తుందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత మానవీయకోణంతో సీఎం కేసీఆర్ పాలన కొనసాగిస్తున్నారని, ఎవరు అడగకపోయినప్పటికీ దివ్యాంగుల పెన్షన్ వేయి రూపాయలు పెంచారని, దేశంలోని మరే రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పెన్షన్, సంక్షేమ పథకాలు అమలు లేవని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లాలో ఒక లక్షా 91 వేల 691 మంది లబ్ధిదారులకు ఆసరా పెన్షన్లు క్రింద ప్రతి నెల 44 కోట్ల 48 లక్షల నిధులు అందిస్తున్నామని అన్నారు. వీరిలో 28 వేల 966 మంది దివ్యాంగులు పెన్షన్ పొందుతున్నారని, వారికి ప్రభుత్వం వెయ్యి రూపాయల పెన్షన్ పెంచి జూలై మాసం నుంచి 4016 రూపాయల పెన్షన్ అందిస్తుందని అన్నారు. దివ్యాంగుల పెన్షన్ క్రింద ప్రతి నెల రూ. 11 కోట్ల 51 లక్షలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ప్రతినెల సదరం క్యాంపులు నిర్వహిస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఆసరా పెన్షన్ అందించే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. అనంతరం మంత్రి దివ్యాంగులకు పెన్షన్ పెంపు ప్రొసీడింగ్స్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, డిఆర్డీఓ విద్యాచందన, డిడబ్ల్యుఓ సుమ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, రఘునాథపాలెం ఎంపిపి గౌరి, జెడ్పిటిసి ప్రియాంక, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# తుమ్మల వాట్ నెక్స్ట్..?

**తుమ్మలకు బుజ్జగింపులు**
**క్యూ కడుతున్న నేతలు..**
**కాకాపడుతున్న గులాబీదళం**
**బీజేపీ సంప్రదింపులు..**
**కాలింగ్‌లో కాంగ్రెస్**
**నియోజకవర్గాలో అభిమానులు అసమ్మతి రాగం**
**అత్యవసర సమావేశాలు..**
**ఆయన వెంటే మా పయనం అంటూ రాగాలు**



మాజీ మంత్రి తుమ్మలకు పదవి విషయంలో పక్కనబెట్టిన బీఆర్ఎస్.. పార్టీ మారుతున్నడనగానే కలవరపడింది.. కలిసి రావాలని కాకా పట్టే ప్రయత్నం చేస్తోంది.. పరామర్శల మాటున రాయబారాలు చేస్తుంది.. బుజ్జగింపుల పర్వం మొదలెట్టిన బీఆర్ఎస్.. ఆ నేత పార్టీ మార్పును అడ్డుకునే ప్రయత్నం చేస్తోంది.. గుర్రుమీదున్న ఆ నేత.. గుస్సా చేసేటందుకు వచ్చిన నేతలపై కస్సుబుస్సులాడినట్లు తెలుస్తోంది.. మర్యాద లేని చోట మాతో ఏం పని అన్నట్లుగా తెల్చిచెప్పినట్లుగా తెలుస్తోంది.. మనసు చంపుకుని పనిచేస్తే.. మర్యాదలేకుండా చేసున్నరని కోపగించినట్లు సమాచారం.. తమను కాదనప్పుడు కఠిన నిర్ణయం తప్పదని తెల్చిచెప్పిన తుమ్మల.. తన సత్తా ఏంటో చూపిస్తానని తెల్చిచెప్పినట్లు తెలుస్తోంది..ఇదిలా ఉంటే ఒక వైపు తుమ్మల అభిమానులు కారాలు మిరియాలు నూరుతుంటే.. మరో వైపు తుమ్మలతో బీజేపీ మంతనాలు చేస్తుండగా.. ఇంకోవైపు కాంగ్రెస్ తుమ్మలతో కాలింగ్ లో ఉంది.. ఫలితంగా ఖమ్మం జిల్లా రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతున్నట్లు కనిపిస్తోంది.. అయితే మరీ తుమ్మల ఏం చేయబోతున్నారు..? వాట్ నెక్స్ట్ తుమ్మల..?

(ఖమ్మంప్రతినిధి- విజయంన్యూస్)

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును బీఆర్ఎస్ పార్టీ నేతలు కలిసేందుకు క్యూ కడుతున్నారు. హైదరాబాద్ లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న తుమ్మల నాగేశ్వరరావును రెండు రోజులుగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు కలిసే ప్రయత్నం చేస్తున్నారు.



బీఆర్ఎస్ టిక్కెట్ల విషయంలో తుమ్మల నాగేశ్వరరావుకు కాకుండా పాలేరు నియోజకవర్గ అసెంబ్లీ సీటును సిట్టింగ్ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డికి ఇవ్వడంతో తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర అసంత్రుప్తితో రగలిపోతున్నారు. ఈ మేరకు తుమ్మల నాగేశ్వరరావు తన సత్తా చూపించాలనే యోచనలో ఉన్నారు. అలాగే ఉమ్మడి జిల్లాలో ఉన్న తుమ్మల నాగేశ్వరరావు అభిమానులు, ఆయన వర్గీయులు, అనుచరులు బీఆర్ఎస్ పార్టీపై రగిలిపోతున్నారు. ఇప్పటికే పాలేరు నియోజకవర్గానికి చెందిన తుమ్మల అనుచరులు అత్యవసర సమావేశం నిర్వహించి పార్టీ మారడమే ప్రత్యామ్నయం అని తెల్చి చెప్పగా, అదే బాటలో ఉమ్మడి జిల్లాలోని తొమ్మిది నియోజకవర్గాలకు చెందిన తుమ్మల అభిమానులు, అనుచరులు అత్యవసర సమావేశాలను నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పడమే ప్రత్యామ్నయం అంటూ ఏకగ్రీవ తీర్మానం చేస్తున్న తుమ్మల వర్గీయులు, ఆయన మాటే మాకు ఏకవాదం అంటూ జవాబునిస్తున్నారు. అయితే తుమ్మల నాగేశ్వరరావు ప్రస్తుతం మౌనంగానే ఉండిపోయారు. ఎక్కడ కూడా బీఆర్ఎస్ పార్టీపై కానీ, టిక్కెట్ రాకపోయిన విషయంపై కానీ, సీఎం కేసీఆర్ పై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు సరికాదా..? కనీసం మాట్లాడే ప్రయత్నం చేయడంలేదు. అనుచరులు, ఆయన వర్గీయులు పోన్లు చేస్తున్నప్పటికి వేయిట్ చేయండి అంటూ జవాబునిస్తున్నారు.

## తుమ్మలను కలిసిన బీఆర్ఎస్ నేతలు

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇంటికి పలువురు బీఆర్ఎస్ నాయకులు, అధికార పార్టీ ప్రజాప్రతినిధులు క్యూకడుతున్నారు. ఇప్పటికే ఎమ్మెల్సీ తాతామధు, రాజ్యసభ సభ్యుడు గాయత్రి రవి, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యలు మంగళవారం హైదరాబాద్ లోని తన నివాసంలో కలవగా, బుధవారం ఎంపీ, పార్లమెంటరీ పార్టీ నేత నామా నాగేశ్వరరావు,



మిర్యాలగూడెం ఎమ్మెల్యే భాస్కర్ రావు లు తుమ్మల ఇంటికి వెళ్లి కలిసి మాట్లాడారు. ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్న తుమ్మల నాగేశ్వరరావును పరామర్శించేందుకు వెళ్తున్నట్లు నాయకులు చెబుతున్నప్పటికి, అందులో కచ్చితంగా మర్మ ఉన్నట్లు చెబుతున్నారు. పాలేరు టిక్కెట్ ను ఆశించిన తుమ్మల నాగేశ్వరావుకు టిక్కెట్ ఇవ్వకపోవడంతో ఆయన పార్టీ మారే యోచనలో ఉన్నట్లు తెలుసుకున్న బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా నేతలు, తమకు కచ్చితంగా ప్రమాదం ఉందని భావించి తుమ్మల నాగేశ్వరరావు కాకా పట్టే ప్రయత్నం చేస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. కేవలం సీఎం కేసీఆర్ ఆలోచనలో భాగంగానే ఆయన ఆదేశాల మేరకు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును బీఆర్ఎస్ నేతలు కలుస్తున్నారని, బుజ్జగించే ప్రయత్నాలు చేయాలని చెప్పడం వల్లనే వీరంతా తుమ్మల చుట్టు ప్రదక్షణలు చేస్తున్నట్లు తుమ్మల అనుచరులు, వర్గీయులు భావిస్తున్నారు. అయితే తుమ్మల నాగేశ్వరరావు మాత్రం కచ్చితంగా ఇంటికి వచ్చిన వారికి కాఫీ, టీలు ఇచ్చి గౌరప్రదంగా సాగనంపుతున్నట్లు తెలుస్తోంది. వచ్చిన నేతలు తుమ్మల మనుసులో మాటను తెలుసుకునే ప్రయత్నం చేసినప్పటికి ఆయన మనసులో మాటను తెలుసుకోలేకపోయారంటా. అంతే కాకుండా కార్యకర్తల అభీష్టమే నా ఇష్టమని, వారి కోరిక మేరకే నేను నడుకోవాల్సి వస్తుందని తెల్చి చెప్పినట్లుగా విశ్వసనీయ సమాచారం.

## టచ్‌లో బీజేపీ నేతలు.. కాలింగ్‌లో కాంగ్రెస్ నేతలు

టిక్కెట్ దక్కకపోవడంతో గుర్రుగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావును తమ పార్టీలో చేర్చుకునేందుకు బీజేపీ, కాంగ్రెస్ విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. బీజేపీ ఇప్పటికే దేశ, రాష్ట్ర స్థాయి నాయకులు కలిసే ప్రయత్నం చేస్తుండగా అవకాశం కల్పించడం లేదని తెలుస్తోంది. దీంతో పోన్లో మాట్లాడుతున్నట్లుగా సమాచారం. అలాగే కాంగ్రెస్ పార్టీ నేతలు కూడా తుమ్మల ను కలిసే ప్రయత్నం చేస్తుండగా, ఆయన అవకాశం ఇవ్వడం లేదని తెలిసింది. దీంతో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క లాంటి వారు తుమ్మలకు పోన్లో టచ్ లో ఉన్నట్లుగా తెలుస్తోంది. మరీ తుమ్మల నాగేశ్వరరావు రాజకీయ భవిష్యత్ పై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో తెలియాల్సి ఉంది..

## తుమ్మలతో ఎంపీ నామ భేటీ

సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు బుధవారం హైదరాబాద్ లో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో స్వయంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నామ - తుమ్మల మధ్య గంటల కొద్దీ సుదీర్ఘంగా సహృదయ వాతావరణంలో ఆశాజనకంగా చర్చలు జరిగాయి. ఎంపీ నామ మొదటి నుంచి కూడా తుమ్మలను బీఆర్ఎస్ పార్టీలోనే ఉంచి, బాధ్యతలు అప్పగించేందుకు ప్రయత్ని స్తున్నారు. ఆయనకు బాధ్యతలు అప్పగించడం ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పార్టీ గెలుపు కోసం నామ తీవ్రంగా యత్నిస్తున్నారు. అందులో భాగంగానే నామ నేరుగా హైదరాబాద్ లో తుమ్మల స్వగృహానికి వెళ్లి, ఆయన్ని కలుసుకొని, చర్చలు జరిపి, సీఎం కేసీఆర్ చెప్పిన మాటలను ఆయనకు తెలియజేసి, సర్ది చెప్పారు. పార్టీలోనే ఉండి, రానున్న ఎన్నికల్లో జిల్లాలో అన్ని సీట్లు గెలుచుకుని తిరుగులేని ఆధిపత్యాన్ని సాధించేందుకు తుమ్మలను పార్టీకి దగ్గర చేసే ప్రయత్నం చేశారు. నామ చేసిన ప్రయత్నం ఫలించి నట్లేనని అంతా భావిస్తున్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాలతో తుమ్మల తప్పక పార్టీలో క్రీయాశీలక పాత్ర పోషిస్తారని అంటున్నారు. మొత్తం మీద ఎంపీ నామ తుమ్మలతో జరిపిన భేటీ సత్ ఫలితం తథ్యమని భావిస్తున్నారు.

# అదృష్టం వరించింది.. నిలుస్తుందా..?



**వైరా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి: బానోతు మదన్‌లాల్**

**పుట్టిన తేదీ: 03 మే 1963**
**జన్మనస్థలం: ఈర్లపూడి, రఘునాథపాలెం మండలం, ఖమ్మం**
**తల్లిదండ్రులు: మాన్‌సింగ్, లక్ష్మీరంగమ్మ**
**భార్య: మంజుల**
**కుమారుడు, కుమార్తె: మృగేందర్‌లాల్ (ఐఏఎస్), మనీషాలక్ష్మి, (బీటెక్)**
**చదువు: బీటీ (టీటీసీ)**
**వృత్తి: ఉపాధ్యాయుడు, రాజకీయాలు**

## రాజకీయ నేపథ్యం:

1985లో ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి విప్లవ రాజకీయాల్లోకి వచ్చారు. న్యూడెమోక్రసీ పార్టీ విద్యార్థి విభాగమైన పీడీఎస్‌యూలో సేవలు అందించారు. తర్వాత ఆ పార్టీని విడిచి కాంగ్రెస్ పార్టీ విద్యార్థి అనుబంధ సంఘంలో పనిచేశారు. 1989, 1993 సంవత్సరాల్లో పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా కొలువు సాధించి కూడా రాజకీయాలపై ఆసక్తితో ఉద్యోగంలో చేరలేదు.



1995-1996వ సంవత్సరంలో ఈర్లపూడి ఎంపీటీసీగా గెలుపొందారు. 1996 నుంచి 2001 వరకు, 2006 నుంచి 2011 వరకు ఈర్లపూడి సర్పంచ్‌గా మదన్‌లాల్ పనిచేశారు. 2009లో వైరా నియోజకవర్గం నుంచి స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. అనంతరం వైసీపీలో చేరారు. 2014లో వైరా నుంచి వైసీపీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో దిగి ఎమ్మెల్యేగా గెలిచారు. అనంతరం బీఆర్ఎస్‌లో చేరారు. 2018లో బీఆర్ఎస్ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. తాజాగా బీఆర్ఎస్



అధిష్ఠానం ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో ఆయన స్థానం పొందారు. ఆయన వైరా నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనున్నారు.

### బలాలు

రెండు సార్లు వరసగా విజయం సాధించి హ్యాట్రిక్ సాధించే దిశగా అడుగులేస్తున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వం, బీఆర్ఎస్ పార్టీ నుంచి టిక్కెట్ సాధించడం బలం.. అలాగే ప్రభుత్వ ఉద్యోగిగా ప్రజల సమస్యలపై అవగాహణ కల్గి ఉండటం, తొలి తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం ఉండటం. ప్రజల సమస్యల పట్ల అవగాహణ కల్గి ఉండటం. సీఎం కేసీఆర్ అండగా ఉండటం. ప్రభుత్వ పథకాలే శ్రీరామ రక్షగా నిలబడటం బలం.

### బలహీనతలు

వైరాలో కాంగ్రెస్ బలంగా ఉండటం, కమ్యూనిస్టులకు కంచుకోట కావడం, బీఆర్ఎస్ ఎప్పుడు గెలవకపోవడం బలహీనత. అలాగే స్థానిక సిట్టింగ్ ఎమ్మెల్యే రాములు నాయక్ కు టిక్కెట్ రాకపోవడం, ఆయన వర్గీయులు యాంటీగా పని చేసే అవకాశం ఉంది. కొన్ని అప్పైర్ల పోటోలు సోషల్ మీడియాలో ట్రోల్ కావడం కొంత మైనస్. ప్రజలకు అందుబాటులో ఉంటారనే ప్రచారం ఉన్నప్పటికి అర్థిక శక్తి ఆయన వద్దలేకపోవడం మైనస్. కమ్యూనిస్ట్ పార్టీల నుంచి బరిలో నిలిస్తే గెలుపు కష్టం కావోచ్చు..

# ఎస్, ఏ ఎస్ ఆర్ పూర్వ విద్యార్థి సంఘం అధ్వర్యంలో శాంతి నగర్ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బందికి సన్మానం

## - ఉన్నత స్థాయిలో నిలిపిన కళాశాల అన్న వక్తలు




**ఖమ్మం,ఆగస్టు23(విజయంన్యూస్):** నగరంలోని ప్రభుత్వ రంగ విద్యాసంస్థ లు అయిన శాంతి నగర్ స్కూల్,ఏ ఎస్ ఆర్ జూనియర్ కలశాల పూర్వ విద్యార్థి సం ఘం ఆధ్వర్యం లో బుదవారం ఏ ఎస్ ఆర్ కళాశాల ప్రిన్స్ పాల్ ఎన్ విజయ కుమారీకి, సిబ్బందికి, కార్పొరేటర్లు కమర్త పు మురళి, కర్నాటి కృష్ణ,ఎస్ కే మక్బూల్, పల్ల రోజ్ లీనా తదితరులుకు శాలువాలు కప్పి, దండలు వేసి సన్మానం చేశారు. సుమారు 40 ఏళ్ళు తరువాత ఏఎస్ఆర్ కళాశాలలో ఖాళీలు లేకుండా అడ్మిషన్ లు జరిగాయి సుమారు 800 ల మంది అక్కడ విద్యార్థులు ఇంటర్ చదువు తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఒక ఏడాది కేవలం 30 మంది విద్యార్థులు ఉండడంతో ఈ కళా శాల ఎత్తివేసి,సత్తు పల్లికి మార్చాలని అప్ప టి ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది .అప్పుడు నేటి కార్పొరేటర్ ఎస్ కే మక్బూల్, అప్పటి అధ్యాపకుడు శ్రీనివాసరావు సహకారంతో ఆందోళనలు చెయ్యడం, కోర్టుకు వెళ్లితరలింపు ఆదేశాలు నిలిపి వేస్తూ ఆర్డర్ తెచ్చారు. అటుతరువాత అర,కొర గానే విద్యార్థులు ఉన్నారు. స్థానిక కార్పొరేటర్ కమర్తపు మురళి,కర్నాటి కృష్ణ, మక్బూల్ కృషి మూలంగా మాజీ విద్యార్థి,మంత్రి పువ్వాడ ప్రత్యేక దృష్టితో 4 కొట్లుతో నూతన భవనాలు రావడం, ప్రిన్స్ పాల్, సిబ్బంది తోడ్పాటుతో అడ్మిషన్లు నూరుశాతం అయ్యాయి. ఈ సందర్భంగా కమర్తపు మురళి అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా కర్నాటి కృష్ణ హాజరయ్యి మట్లడారు. పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు భోగ గిరి, కార్పొరేటర్ ఎస్ కే మక్బూల్, అబ్దుల్ ఖలీఖ్ ,వంజాకు లక్ష్మి నారాయణ,పిల్లి విజయ్ పాల్, శనగపాటి మురళీకృష్ణ, చంద్ర శేఖర్, సివి అర్ స్టాఫర్ శ్రీనివాస్, యాడ్స్ శ్రీనివాస్, ఎండీ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# 50ఏళ్లలో కాంగ్రెస్ ఏం చేసింది

(మొదటిపేజీ తరువాయి..)



అందిస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు. రహదారుల విస్తరణ, అభివృద్ధికి ప్రాధాన్యత నిచ్చి, సమగ్రాభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజ య్ కుమార్ అన్నారు. బుధవారం రూ. 700 లక్షల అంచనా వ్యయంతో ఖమ్మం-ఇల్లందు రోడ్డు కి.మీ. 6/9-8/2 వరకు నాలుగు లైన్లుగా అభివృద్ధి, సెంట్రల్ లైటింగ్ పనులకు రఘునా థపాలెం తహసీల్దార్ కార్యాలయం వద్ద శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో రఘునాథపాలెం మండలం అర్బన్ మండలం కింద ఉండేదని, ఆ గ్రామంలో అడుగు పెడితే బుర దగా ఉండేదని అన్నారు. తాను పట్టుపట్టి, అర్బన్ మండలంగా ఉన్న రఘునాథపాలెం ను క్రొత్త మండ లంగా ఏర్పాటు చేసామన్నారు. గత 9 ఏళ్లలో ఈ మండలం పై ప్రత్యేక దృష్టి పెట్టి అన్ని విధాలా అభివృద్ధి చేసినట్లు ఆయన అన్నారు. రఘునాథపాలెం మండలంలో రోడ్ల కోసం నిధులు తీసుకొని వచ్చినట్లు ఆయన తెలిపారు. తనకు వచ్చిన నిధులల్లో సింహభాగం రఘునాథపాలెం మండలంకే కేటాయించినట్లు మంత్రి అన్నారు. మండలంలో ఉన్న అనేక గ్రామాల్లో సీసీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్, డ్రెనేజీలు నిర్మాణం చేసామ న్నారు. మండలంలో అనేక గ్రామాల్లో డొంక రోడ్ల కోసం రూ. 2 కోట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఇటీవలే మళ్ళీ రూ.2.30 కోట్లు మంజూరు అయ్యాయని ఆయన అన్నారు. రూ.13.60 కోట్లతో తండాలకు కనెక్టివిటీ కోసం అరు రోడ్లు మంజూరు చేశామన్నారు. గిరిజనులకు రాజ్యాధికారం కట్టబెట్టేందుకు అనేక మండలంలో అనేక తాండలను గ్రామ పంచాయతీ లుగా ఏర్పాటు చేసామన్నారు. కొత్త మండలం ఐనా సరే అభివృద్ధిలో ముందు ఉండాలని తహసీల్దార్, పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసి, నూతన భవనాలు నిర్మించి నట్లు ఆయన తెలిపారు. ఇప్పుడు ఈ రోడ్డు విస్తరణతో రఘునాథపాలెం ఇంకా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. మండల అభివృద్ధితో రైతులు కోటీశ్వరులు అయ్యారని మంత్రి తెలిపారు. కార్పొరేషన్ ఉన్న హంగులు అన్ని రఘునాథపాలెం మండలంలో ఉండే విధంగా పనులు చేసినట్లు ఆయన అన్నారు. రైతు రుణాలు మాఫీ చేసినట్లు, రైతులకు రూ. 75 వేల కోట్ల రైతుబంధు ఇచ్చి పెట్టుబడి సహాయం చేస్తున్న ట్లు ఆయన తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని ఆయన తెలిపారు. గృహలక్ష్మీ కింద పేదలకు ఇంటి స్థలం ఉంటే రూ.3 లక్షలు ఇస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ది సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, ఆర్అండ్‌బి ఎస్ఇ లక్ష్మణ్, పీఆర్ ఇఇ కెవికె. శ్రీనివాస్, రఘునాథపాలెం ఎంపిపి గౌరీ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం..!

## చిత్తశుద్ధితో ముందుకు సాగుతున్నరు రాజ్యసభ సభ్యుడు రవిచంద్ర



**(ఖమ్మం -విజయం న్యూస్)**

జర్నలిస్టుల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యమని రాజ్యసభ సభ్యుడు రవిచంద్ర అన్నారు. కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలకు మరింత ప్రచారం కల్పించాల్సిన బాధ్యత జర్గలిస్టులపై ఉందని ఎంపీ రవిచంద్ర అన్నారు. మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు మీడియా అకాడమీ ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఎంపీ రవిచంద్ర, అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ అశోక్ రెడ్డి,టీయుడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి మారుతీసాగర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ జర్నలిస్టులు,వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు చిత్తశుద్ధితో ముందుకు సాగుతున్నారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.మృతి చెందిన 92మంది, అనారోగ్యానికి గురైన 4గురు జర్నలిస్టులకు సంబంధించిన కుటుంబ సభ్యులకు తెలంగాణ మీడియా అకాడమీ చెక్కులు అందజేయడం జరిగింది.అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ అధ్యక్షతన బేగంపేటలోని టూరిజం ప్లాజాలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర మంత్రి వీ.శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమం విషయంలో కూడా తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని, సంక్షేమ నిధికి ప్రభుత్వం 42కోట్లు విడుదల చేయడాన్ని గుర్తు చేశారు.దేశంలో మరెక్కడా కూడా లేనివిధంగా కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, ఉన్నతికి అనేక పథకాలు, కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నారని, వీటికి మరింత ప్రచారం కల్పిస్తున్న బాధ్యత జర్నలిస్టులపై ఉందన్నారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు పలువురికి చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ అశోక్ రెడ్డి, అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, టీయుడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతీసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి ఉంటా..

## అభ్యర్థి గెలుపుకు నా వంతు కృషి చేస్తా..
## వైరా గడ్డమీద గులాబీ జెండా ఎగరవేస్తాం..
## వైరా ఎమ్మెల్యే రాముల నాయక్

**వైరా ఆగస్టు 23 (విజయం న్యూస్)**

సీఎం కేసీఆర్ మాటే శిరోధార్యమని బీఆర్ఎస్ గెలిపేదియంగా పనిచేస్తామని వైరా గడ్డపై గులాబీ జెండా ఎగురవేస్తామని వైరా ఎమ్మెల్యే రాముల నాయక్ అన్నారు. బుధవారం వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం ఐదు మండలాలు పట్టణ ప్రాంతాల నుంచి వచ్చిన టిఆర్ఎస్ పార్టీ గౌరవ ప్రజాప్రతినిధులు నాయకులు పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ లీడర్ క్యాడర్ తేడా లేకుండా అంతా ఒక కుటుంబంగా టిఆర్ఎస్ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని, ఖమ్మం జిల్లాలో పదికి పది సీట్లు సాధించి గులాబీ జెండా ఎగరవేసి సీఎం కేసీఆర్ గారి కానుక ఇవ్వాలని అన్నారు. గులాబీ జెండా మెడలో ఉంటే ఎంతో ధైర్యం వస్తుందని, ఆ జెండాని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టిందని అన్నారు .కుల ,మత, వర్గ విభేదాలు లేకుండా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడాల పని చేయాలని అన్నారు. నా మీద అభిమానంతో ఆప్యాయతతో నాకు మద్దతుగా సంఘీభావంగా వచ్చిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తు.. నేను చెప్పిన మాటని తూచా తప్పకుండా పాటించాలని ఆదేశించారు. ఈ



కార్యక్రమంలో వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు, వైరా మార్కెట్ చైర్మన్ బీడీకే రత్నం, జిల్లా దిశా కమిటీ సభ్యుల కట్టా కృష్ణార్జున రావు, జిల్లా నాయకులు పోట్ల శ్రీనివాసరావు, మచ్చా బుజ్జి,కొనిజర్ల మండల అధ్యక్షులు వై చిరంజీవి, కారేపల్లి మండల అధ్యక్షులు ఉమాశంకర్ ,జూలూరుపాడు మండల అధ్యక్షులు పొన్నెకంటి సతీష్ ,ఏనుకూరు మండల అధ్యక్షులు బానోతు సురేష్, వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, వైరా పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, జడ్పి కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్ మొహమ్మద్,వైరా పట్టణ మహిళా అధ్యక్షురాలు బానోతు సక్కుబాయి,వైరా ఎంపీపీ వేల్పులు పావని, జూలూరుపాడు ఎంపీపీ లావుడియా సోనీ ,కారేపల్లి ఎంపీపీ మాలోతి శకుంతల, వైరా జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, మున్సిపాలిటీకి చెందిన కౌన్సిలర్స్, ఐదు మండలాల నుంచి వచ్చినటువంటి సర్పంచులు, ఎంపీటీసీలు గౌరవ ప్రజా ప్రతినిధులు నాయకులు పార్టీ శ్రేణులు వివిధ హోదాల్లో ఉన్నటువంటి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పొంగులేటిని కలిసిన పాలకుర్తి

**ఏన్కూరు ఆగస్టు 23 (విజయం న్యూస్)**

వైరా నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు దరఖాస్తు చేసుకున్న పాలకుర్తి నాగేశ్వరరావు బుధవారం తన అనుచరులతో కలిసి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి ఆయన మద్దతును అభ్యర్థించారు. స్పందించిన శ్రీనివాస్ రెడ్డి రాష్ట్రంలో ఎరుకల సామాజిక వర్గానికి టిక్కెట్టు ఇవ్వటంలో ఎలాంటి భేదాభిప్రాయం లేదన్నారు. ఈ విషయం అధిష్టానం దృష్టికి తీసుకెళ్తాననిపొంగులేటి అన్నారు. పాలకుర్తి నాగేశ్వరరావుతో పాటు, రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొన్నారు

# పువ్వాడ, మదన్ లాలుకు టికెట్లు బిఆర్ఎస్ నాయకుల సంబరాలు

## అభివృద్ధికి పట్టం కట్టారు: వెలుతూరి ప్రభాకర్



**వైరా ఆగస్టు 23 (విజయం న్యూస్)**

బీఆర్ఎస్ పార్టీ అధినేత ప్రకటించిన అసెంబ్లీ నియోజకవర్గ టికెట్ల ఎంపికలు మంత్రి పువ్వాడ, మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ ను చేయడం పట్ల బీఆర్ఎస్ నాయకులు హర్ష వ్యక్తం చేశారు. మదన్ లాల్ సొంత గ్రామమైన ఈర్లపూడి గ్రామంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈర్లపూడి బీఆర్ఎస్ నాయకులు వెలుతూరి ప్రభాకర్ మాట్లాడుతూ అభివృద్ధికి పట్టం కట్టారని రానున్న ఎన్నికలలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడానికి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. తమ నాయకుల మీద నమ్మకంతో టికెట్లు కేటాయించిన తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వీధులలో బాణసంచా కాలుస్తూ ర్యాలీ నిర్వహించి స్వీట్స్ పంపిణీ చేశారు. తమ నియోజకవర్గాలలో చేసిన అభివృద్ధిని చూసి పువ్వాడ మదన్ లాల్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.



# మంత్రి పువ్వాడకు నగర బ్రాహ్మణ సంఘం మద్దతు

**ఖమ్మం,ఆగస్టు 23 (విజయం న్యూస్):**

అసెంబ్లీ నియోజక వర్గం నుండి మరోసారి బిఅర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను భుదవారం స్థానిక విడివో కాలనీలోని క్యాంపు కార్యాలయంలో ఖమ్మం నగర బ్రాహ్మణ సంఘం నాయకులు మాటూరు లక్ష్మీనారాయణ నాయకత్వంలో కలిశారు. పువ్వాడకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు.నగర బ్రాహ్మణులు అంత మీ వెంటే నని త్వరలో బ్రాహ్మణ ఆత్మీయ కలయిక నిర్వహిస్తామని స్పష్టం చేశారు.ప్రతి ఇంటి కి వెళ్లి కలుస్తామని చెప్పారు. దేశం లోనే మొదటి సారిగా బ్రాహ్మణులు గుర్తించి కుల సర్టిఫికెట్ ఇవ్వడంతో పాటు. ప్రత్యేక బడ్జెట్, ప్రత్యేక సంక్షేమ పథకంలు అమలు చేసింది,చేస్తోంది,చేసేది ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమే అని పువ్వాడ స్పష్టం చేశారు..ఈ కార్యక్రమం లో మారం రాజు రాధాకృష్ణ,శ్రీకాంత్, నందుల వరలక్ష్మి, సుబ్బారావు, రావుల పాటి శ్రీనివాసరావు, శనగపాటి మురళి కృష్ణ, కే అప్పారావు, వల్లూరు సత్యనారయణ, ఏం హరి కిషన్ రావు, వి చంద్ర శేఖర్, ఎస్ వి ,వాసు, బి రామకృష్ణ తదితులున్నారు.